సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,21 జూలై 2024



# నిర్మాణరంగానికి మంచిరోజులు వచ్చాయి - టేకి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రాష్ట్రప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలుచేయడం వల్ల నిర్మాణరంగం వేగవంతం అవుతుందని క్రెడయ్ కాకినాడ శాఖ ప్రధానకార్యదర్శి, ధరణి నిర్మాణరంగ సంస్ద అధినేత, రోటేరియన్ టేకి వెంకట రమణారావు అన్నారు. ప్రధానకార్యదర్శిగా ఎన్నికై భాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం సాయంత్రం ధరణి కన్‌స్ట్రక్షన్ ప్రధాన కార్యాలయంలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ కాకినాడ నగరాభివృద్ధికి తామతప్పకకృషి చేస్తామని అందుకు ప్రభుత్వపరంగా సహకారాన్ని కోరుతున్నామన్నారు. కాకినాడ శాఖ చైర్మన్, నెక్కంటి శ్రీనివాస్ మరియు అధ్యక్షులు విజయకృష్ణల సహాయసహకారాలతో భవిష్యత్‌లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిసా_మన్నారు. తాను ఎనిమిది సంవత్సరాల క్రితం రోటరీ కాకినాడ క్లబ్‌కు అధ్యక్షులుగా భాధ్యతలు చేపట్టిన సమయంలో విద్యా,వైద్య, క్రీడా మరియు అనేక కార్యక్రమాలు నిర్వహించానని అందరి సహకారంతో క్రెడయ్ టీమ్‌తో జిల్లా ప్రజలకు మరింతగా సేవలందిస్తానన్నారు. ప్రభుత్వపరంగా వస్తున్న జి.వో. లపై సభ్యులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామని,సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటి కప్పుడు నిర్మాణరంగ సిబ్బందికి అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఉపాధికల్పనలో కూడా ప్రత్యేక శ్రర్ద తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రకమిటీతో అనుసంధానంచేసుకుంటూబిల్డర్లకు, ఖాతాదారులకు, ఇంజనీర్లకు, అవసరమైన కార్యక్రమాలు చేపడుతూసమాజాభివృద్ధికి తొడ్పడుతామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మాణరంగ ముడిసరుకులపై వేసిన పన్నుల భారం కూడా తగ్గించినయడల సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. తద్వారా నిర్మాణరంగం వేగవంతం అవుతుదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.

# ప్రభుత్వ ఆలోచన విధానాన్ని అర్థం చేసుకుని ప్రభుత్వాధికారులు పనిచేయాలి

- మంత్రి కందుల దుర్గేష్
- ప్రాధాన్యత క్రమంలో ప్రభుత్వ పథకాల ప్రయోజనాన్ని క్షేత్రస్థాయిలో అర్హులైన అందరికీ చేర్చే భాధ్యత అధికారులపై ఉంది
- మండలంలో చేపట్టిన పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించండి
- నష్టపోయిన రైతాంగానికి ఇన్పుట్ సబ్సిడీ అందించే దిశగా చర్యలు
- ఇప్పటికే ఎకరాకు రు.20 వేలు పెట్టుబడి పెట్టిన రైతాంగం

**పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకుని ప్రభుత్వాధికారులు పనిచేయాలని కొద్దిమంది అధికారులు ఒక రకమైన భావజాలంలో ఉండిపోయారని వారుపనిచేసే విధానాన్ని మార్చుకోవాలని రాబోయే కాలంలో మనం కలిసి పనిచేయాలి పేదవాళ్లకు టాప్ ప్రయారిటీ ఇవ్వాలిఅనిమంత్రికందుల దుర్గేష్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండల స్థాయి సమీక్షసమావేశం జూలై 20వ తేదీ శనివారం పెరవలి మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు. మరొక ముఖ్యఅతిథిగా శాసనమండలీ సభ్యులు వంక రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలనుప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో క్షేత్రస్థాయిలో అర్హులైన అందరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పెరవలి మండల స్థాయి సమీక్ష సమావే శానికి తొలిసారిగా హాజరైన మంత్రి కందుల దుర్గేష్ వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై క్షుణ్ణంగా



సమీక్షించారు.అనంతరం మంత్రికందుల దుర్గేష్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమ పాళ్లలో అందిస్తూపరిపాలనకొనసాగించేలా అధికారులు దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతల ప్రకారం అధికారులు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తామని, అంతర్గత రహదారుల అభివృద్ధిని త్వరలో చేపట్టే విధంగా కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. జల్ జీవన్ మిషన్ పనులలోనాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.ప్రభుత్వపథకాలుక్షేత్రస్థాయిలోఅర్హులైనలబ్ధిదారులకు అందించవలసిన బాధ్యత ఉద్యోగులపై ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేస్తూ నిరంతరం ప్రజలకుఅందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి మంచి పేరును తెచ్చే బాధ్యత మనపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తుందని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఏరియర్స్ తోపాటు జులై మాసంలోరు. 7 వేలరూపాయలను లబ్ధిదారులకు అందించామన్నారు. భవన నిర్మాణ కార్మికులకు పనులను కల్పించేందుకు, పేదవాళ్లు సొంతిల్లు నిర్మించుకునేందుకు ఎంతో ముఖ్యమైన ఇసుకను ప్రభుత్వం ఉచిత ఇసక విధానాన్ని అమలు చేసిందన్నారు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు సంబంధించిరైతులకు1600కోట్లు చెల్లించాల్సినసొమ్మును చెల్లించలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రు. 1000 కోట్లు మంజూరు చేయడంజరిగిందని త్వరలో మరో 600 కోట్ల రూపాయలు కూడా ప్రభుత్వం మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.అల్పపీడన ప్రభావం వలన గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా నిడదవోలు మండలంలోనికొన్ని గ్రామాలోని పంట పొలాలు ముంపుకు గురయ్యాయి అన్నారు.

నిడదవోలు మండలంలో సుమారు 16 వేల ఎకరాలు సాగు భూమి ఉంటే అందులో 12వేల ఎకరాల వరకు వరి పంట వరద ముంపు కారణంగా నష్టం వాటిల్లే పరిస్థితి ఉందన్నారు. రైతాంగం ఇప్పటివరకు ఎకరాకు రు.20 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందని, వాటికి కేవలం సీడ్ సబ్సిడీ మాత్రమే కాకుండా రైతులకు ఇన్పుట్ సబ్సిడీ రు.6 వేల రూపాయలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇప్పటికే కలెక్టర్‌కు సూచించడం జరిగిందని తెలిపారు. ప్రకృతి విపత్తులు, వరదలు, భారీ వర్షాలు కారణంగా ఎర్రకాలువ ముంపు ముంపుకు గురికాకుండా శాశ్వత పరిష్కారం దిశగా ఆధునీకీకరణ పనులను చేపట్టే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.రాబోయే కాలంలో గండ్లు పడకుండాఎర్రకాలువఏటిగట్టుపటిష్టతకుదీర్ఘకాలిక ప్రణాళికతో చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ సమీక్షా సమావేశంలో శాసనమండలి సభ్యులువంకరవీంద్రనాథ్, జడ్పిటిసి సభ్యులు కొమ్మిశెట్టి రామాంజని కిచ్చు, ప్రత్యేక అధికారిమార్కెటింగ్ శాఖ, పెరవలి మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ ఎం, సునీల్ వినయ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, యంపిడిఓ కె.హిమమహేశ్వరి, ఎంపీపీ కార్చెర్ల సీతారామ ప్రసాద్, తాసిల్దార్ డి. సుధ వివిధ శాఖల మండల స్థాయి అధి కారులు, సర్పంచులు, ఎంపీటీ సీలు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

- స్కూల్ పిల్లలకు స్టూడెంట్ కిట్స్ పంపిణీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నానాజీ



**కరప, మేజర్ న్యూస్ :** కరప మండలం కరప గ్రామం చిరంజీవి కళ్యాణ మండపంలో ఎంఈవో కృష్ణవేణి మరియు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ప్రభుత్వ స్కూల్ పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వంచే అందించే స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్య అతిథిగా పాల్గొని కరప మండలంలోని 67 పాఠశాలలకగాను 5102 విద్యార్థులకు రూ.1,23,41,738/- విలువచేసే స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అకాల వర్షాలకు గాను పాఠశాలకు సెలవులు ఉన్నప్పటికీ స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమానికి హాజరైన విద్యార్థిని విద్యార్థులకు అభినందలు తెలిపారు. ఈ సంవత్సరం విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా రానున్న రోజుల్లో తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు మరియు ప్రభుత్వ అధికారులకు వారు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాద్యాయులు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ పార్టీ కూటమి నాయకులు జనసైనికులు, వీర మహిళలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## జగన్ ఆ గాయాలపై ఆత్మపరిశీలన చేసుకో

- బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు



**అల్లవరం, మేజర్ న్యూస్ :** వైసీపీ పాలనలో జరిగిన దారుణాలపై ఎప్పుడూ స్పందించని జగన్ ఇప్పుడు రాష్ట్ర పరిస్థితులపై ప్రధానికి లేఖ రాయడం విడ్డూరంగా ఉందన్నారు బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు. దొరబాబు మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో జరిగిన అరాచకాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలంటూ, ఢిల్లీలో ఆ పార్టీ నాయకులతో ధర్నా చేపడతాం అనడం ఆశ్చర్యంగా ఉందని ఘాటుగా విమర్శించారు బిజెపి జిల్లా అధ్యక్షుడు యళ్ల దొరబాబు. జగన్ పరిపాలించిన ఐదు సంవత్సరాలలో పోలవరం ప్రాజెక్టు గానీ, రాష్ట్రంలో ఏ అభివృద్ధి కూడా వైసీపీ పాలనలో జరగలేదని, లిక్కర్ మాఫియా, ఇసుక మాఫియాలు విపరీతంగా జరిగాయని, కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్‌కు 25% నిధులు కేటాయింపులో ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా కోనసీమ ప్రజల చిరకాల వాంఛ అయిన ఈ రైల్వేలైన్‌ను నిర్లక్ష్యం చేయడంపై మీకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని రాష్ట్ర బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు అన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి జన్మదిన వేడుకలు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురంలో టీడీపీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు, లక్ష్మీపురం పంచాయతీ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా పుట్టి రమేష్ బాబు, కణితి మధు, ఉండేటి రమేష్ మాట్లాడుతూ 15 సంవత్సరాల తర్వాత ఎమ్మెల్యేగా రంపచోడవరం గడ్డపై తెలుగుదేశం జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే శిరీష దేవి భాస్కరని, రంపచోడవరం నియోజవర్గ ప్రజలందరి మన్నలను పొందాలని, రాజకీయంగా భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. నియోజకవర్గ ప్రజలందరి చల్లని దీవెనలు ఉండాలని మనస్ఫూర్తిగా దైవాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన సతీష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పణితి భూపతిరావు, కందుల కోటయ్య, తోటమల్ల వెంకటేష్, వాసంశెట్టి రామకృష్ణ, బొప్పని నరేష్, పెద్ద నాగయ్య, చిలుకూరు వెంకటేశ్వరరావు, కదులూరి రాము, సాగర్, భార్గవ్, కరీం మున్నా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎఫ్‌సిఎల్ (ఏమో గ్రీన్) పరిశ్రమను నడిపించాలి

- కాంట్రాక్ట్ కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి
- కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ని కలిసిన ఆర్‌సిపిఐ పార్టీ సభ్యులు కార్మికులు




**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** దాదాపు 30 ఏళ్లు పైబడి ఎన్‌ఎఫ్‌సిఎల్ పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులు పరిశ్రమ మూతపడటంతో నష్టపోతున్నారని, నూతన యాజమాన్యం పరిశ్రమను ఎప్పుడు నడిపిస్తారో చెప్పడం లేదని, తమకు నష్ట పరిహారం అందించాలని చెప్పినప్పటికీ ఏమో గ్రీన్ కంపెనీ మొండి వైఖరిగా ఉందని, కనీసం కార్మికులకి తెలియజేయకుండా ఇష్టానుసారంగా మూసివేస్తూ కార్మిక చట్టాలు తుంగలో తొక్కుతున్నారని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులతో కలిసి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ గారిని కలిసి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా పంతం నానాజీ గారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్మికుల హర్షం వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణకు వారి పోరాటానికి సిద్ధపడతామనిత్వరలోభవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటామనిఆయూనియన్‌గౌరవ అధ్యక్షులు రంబాల సతీష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిపిఐ కాకినాడ జిల్లా కార్యదర్శి శివకోటి రాజు, ఎన్‌ఎఫ్‌సిఎల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కాలా రమణ, టి.శ్రీను, కమిటీ సభ్యులు కాపు, వి.రమణ, ఈశ్వరరావు, గంగాధర్ మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

- ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** పేకాట ఆడుతున్నారని సమాచారంతో ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో దాడులు నిర్వహించారు. వివరాల ప్రకారం ఆత్రేయపురం గ్రామ శివారున పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొనివారివద్దనుండి3,100 రూపాయలు స్వాధీన పరుచుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాసు తెలిపారు.

## రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- కాకినాడ జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల వినతి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు తక్షణం రూ.20,000 పెట్టుబడి సాయం అందించాలని, భూ యజమానితో నిమిత్తం లేకుండా కౌలు రైతులందరికీ ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంకు రుణాలు ఇవ్వాలని, గత మే, జూన్ నెలలో చేసిన ఉపాధి హామీ కూలీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.రాజశేఖర్, వళ్ళు రాజ బాబు, ఆంధ్రప్రదేశ్ వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే.ఎస్.శ్రీనివాస్, ఉపాధ్య క్షులు కే.సింహాచలం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు వాసంశెట్టి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ దేశంలో చిక్కుకున్న కుమారుడి ఆరోగ్య పరిస్థితిపై తల్లితండ్రుల ఆందోళన

- ఎంపీ,ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లిన స్థానిక ప్రజాప్రతినిధులు



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** పదిరోజుల క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లి ఎడారిలో చిక్కుకున్న తమ కుమారుడిని మావద్దకు చేర్చాలని ఆ యువకుడి తల్లితండ్రులు ప్రజాప్రతినిధులు,అధికారులను వేడుకుంటున్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ఇసుకపూడి మెరకపేటకు చెందిన సరెళ్ళ వీరేంద్రకుమార్ ఈనెల 9న మధ్యవర్తులు, ఏజెంటు సహాయంతో ఖత్తార్ దేశం వెళ్లాడు. 10న ఖతార్‌లో దిగిన వీరేంద్ర కుమార్‌ను అక్కడ నుండి సౌదీ అరేబియా పంపించారు. ఇంటిలో వంట మనిషి (కుక్)గా పని చేసేందుకు వెళ్లిన వీరేంద్ర కుమార్ ను సౌదీ అరేబియా ఎడారిలో ఒంటెలు కాపరి నియమించారని అతని తల్లితండ్రులు చెప్పారు. భగభగ మండే ఎడారి ఎండలో ఒంటెల కాపరిగా ఉండలేకపోతున్నానని, అధిక ఉష్ణోగ్రతల కారణంగా రక్తపు వాంతులు అవుతున్నాయని, తాగేందుకు నీరు, తినేందుకు ఆహారం దొరకక ఆరోగ్యం క్షీణిస్తుందని తనను స్వగ్రామం తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని కన్నీళ్ళ పర్యంతం అవుతూ ఆవేదనతో వాట్సాప్ మెసేజ్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం పంపించాడు. దీంతో ఆ తల్లిదండ్రులు సరెళ్ళ సత్తిరాజు, మరియమ్మ అతని సోదరుడు రవికుమార్ లు ఆందోళనలకు గురయ్యారు. దీంతో గ్రామ సర్పంచి తరపట్ల మోహన్ సింగ్ బాబురావు, ఎంపీటీసీ సభ్యుడు ముత్తాబత్తుల ప్రశాంత్ లు ఈనెల 19న అమరావతిలోని ఏపీ ఎన్ఆర్‌టీఎస్ విభాగం (తెలుగు సొసైటీ) అధికారులకు వీరేంద్ర కుమార్ గల్ఫ్ దేశంలో పడుతున్న ఇబ్బందులను తెలియజేశారని తెలిపారు. అలాగే అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లి వీరేంద్ర కుమార్ ను స్వదేశం రప్పించేందుకు సహకరించాలని కోరామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడేందుకు పరాయి దేశం వెళ్లిన తమ కుమారుడికి ఇన్ని కష్టాలు రావడంతో ఆ తల్లితండ్రులు తట్టుకోలేకపోతున్నారు. తమ కుమారుడుని గల్ఫ్ దేశం పంపించేందుకు సుమారు రూ.1.70 లక్షలు ఖర్చు అయిందన్నారు. బంధువులు, స్థానికుల నుండి అప్పులు చేసి పంపించామని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులను ఎలాగైనా తీర్చుకుంటామని, తమ కుమారుడు తమ వద్దకు వస్తే చాలని ఆ తల్లిదండ్రుల రోదన కంటతడి పెట్టిస్తుంది. వీరేంద్ర కుమార్ స్నేహితులతోపాటు గ్రామస్తులు ఆ తల్లిదండ్రులకు, సోదరుడికి ధైర్యంగా ఉండాలని చెబుతున్నారు.

# రెవిన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

- జిల్లా కలెక్టర్ షాన్ మోహన్




**కాకినాడ,మేజర్‌న్యూస్:** జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి, పరిష్కరిస్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో రెవిన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్‌సుందర్ రెడ్డి, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు, అన్ని మండలాల తహశీల్దార్లతో సమావేశంలో నిర్వహించారు. డంపింగ్ యార్డ్, పరిశ్రమలు, శ్మశాన వాటికలకు అవసరమైన భూమి గుర్తింపు, సేకరణ, మ్యూటేషన్, కుల ధృవీకరణ పత్రాలు, సీసీఆర్సీ కార్డుల మంజూరు, పౌరసరఫరాల శాఖకు సంబంధించి ఎమ్ఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు సరుకుల పంపిణీ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ రెవెన్యూకు సంబంధించి ప్రతి అంశంపైన ప్రత్యేక దృష్టి పెట్టి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రాముఖ్యంగా జిల్లాలో డంపింగ్ యార్డ్, పరిశ్రమల స్థాపన, శ్మశాన వాటికలకు అవసరమైన భూసేకరణ పనులు చేపట్టాలన్నారు. అదేవిధంగా మండల తహశీల్దార్ పరిధిలో మ్యూటేషన్ నిమిత్తం అందిన దరఖాస్తులను తప్పనిసరిగా గడువులోపు పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. నిర్దిష్టమైన, ఖచ్చితమైన కారణాలు లేకుండా దరఖాస్తులు తిరస్కరించడానికి వీలులేదని ఆయన తెలిపారు.కౌలురైతు పత్రాలు మంజూరు ప్రక్రియ వేగవంతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలన్నారు. పౌరసరఫరాల శాఖకు సంబంధించి ఎమ్ఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు నిత్యవసర సరుకులు సకాలంలో పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.సమావేశంలో కాకినాడ పెద్దాపురం ఆర్డీవోలు ఇట్ల కిషోర్, జే.సీతారామరావు, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ బి.బాల సరస్వతి, అన్ని మండలాల తహశీల్దార్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఆదిత్య'లో అంతర్జాతీయ చదరంగం దినోత్సవం సందర్భంగా చదరంగ పోటీలు





కాకినాడ,మేజర్‌న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో జూలై 20వ తేదీన అంతర్జాతీయ చదరంగ దినోత్సవం సందర్భంగా చదరంగ పోటీలు నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ఈరోజు చదరంగాన్ని, తార్కిక ఆలోచన అభివృద్ధిని మరియు సాంస్కృతిక మార్పిడికి సాధనంగా ప్రోత్సహిస్తుందని అన్నారు. చదరంగం ఆడాలంటే మేధాశక్తి చురుకుదనం అవసరమని ఆయన అన్నారు. క్రీడలో ప్రావీణ్యం సాధిస్తే ఉన్నత చదువుల్లో, ఉద్యోగాలలో స్పోర్ట్స్ కోటా ఉపయోగపడుతుంది అని అన్నారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ఇదే రోజున 1924లో ఇంటర్నేషనల్ చెస్ ఫెడరేషన్ ఎఫ్ఐడిఈ స్థాపించబడిందని, ఈ సందర్భాన్ని పురస్కరించుకుని తమ కళాశాల విద్యార్థినులకు చదరంగ పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

ఇందులో భాగంగా మొత్తం 43 మంది పాల్గొన్నారని, మరియు మొదటి బహుమతి డి.హారిక, ద్వితీయ బహుమతి ఎస్.లలన మరియు తృతీయ బహుమతి ఐ.తనూజ గెలుపొందారని ఆమె తెలిపారు.ఈ సందర్భంగాకళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. విద్యార్థుల్లో మేధస్సును పెంపొందిచేందుకు చదరంగం పోటీలు దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి, ఎన్.ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, స్పోర్ట్సు వాలంటీర్లను ప్రిన్సిపాల్ కె.కరుణ అభినందించారు.

## పేగు మడతపై అశ్రద్ధ తగదు

- డాక్టర్ రవితేజ



**అమలాపురం, మేజర్ న్యూస్ :** పేగు మడత పై అశ్రద్ధ వహించరాదని, రోగికి వెంటనే తగిన వైద్యం అందించడం ద్వారా ప్రమాదకరమైన పరిస్థితి నుండి కాపాడుకోవచ్చని డాక్టర్ కారం రవితేజ తెలిపారు. అమలాపురం పట్టణంలోని కోనసీమ కేర్ హాస్పిటల్‌లో పేగు మడతకి ఆపరేషన్ నిర్వహించారు.

సిగ్మోడి వాల్యులస్‌గా వైద్యభాషలో పిలవబడే ఈ ఆపరేషన్ కోల్కతాకి చెందిన పి.టి.సమీర్ అనే వ్యక్తికి శనివారం చేశారు. సర్జన్ డాక్టర్ వంశీ ఈ విజయంతంగా నిర్వహించి రోగి ప్రాణాలను కాపాడారు. సుమారు రెండు గంటలపాటు శ్రమించి ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఆపరేషన్ విజయవంతం అవటం పట్ల రోగి బంధువులు కోనసీమ కేర్ ఎమర్జెన్సీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కారం రవితేజకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే తమ ఆసుపత్రిలో అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు.

## నవోదయలో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో పిఎం శ్రీ స్కూల్ జవహర్ నవోదయ విద్యాలయ, పెద్దాపురం నందు 2025-26 విద్య సంవత్సరమునకు గాను 6వ తరగతిలో ప్రవేశము కొరకు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకొనే ప్రక్రియ ప్రారంభమైనదని జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

దరఖాస్తు చేయుటకు వెబ్ సైట్ www.navodaya.gov.in, ఆఖరు తేది 16-09-2024 మరియు పరీక్ష తేది 18-01-2025 జరుగునని తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు ఆఖరు తేది పొడిగించే అవకాశం లేనందున, సంబంధిత ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అర్హత కలిగిన విద్యార్థులను ది.16-09-2024 లోగా దరఖాస్తు చేసుకొనేలా ప్రోత్సహించవలసిందిగా జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ తెలియజేశారు.

# డయేరియాపై అవగాహన ర్యాలీ



**అంబాజీపేట,మేజర్‌న్యూస్ :** ప్రతీఒక్కరూ ఆరోగ్యంపట్లశ్రద్ధవహించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డయేరియా పట్ల నిర్లక్ష్యంగా ఉండకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామని సీహెచఓ బి.అప్పారావు అన్నారు.

నందంపూడి శివారు అమ్మవారితోటలో డయేరియా పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణంలో జ్వరాలు, డయేరియా సోకే అవకాశాలు ఉన్నందున కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. బయట వంటకాలకు స్వస్తి చెప్పి ఇంటిలో వండినవాటినే వేడి వేడిగా తినాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది. ఆశాలు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణ,పారిశుద్ధ్య చర్యలను ముమ్మరంగా చేపట్టాలి






కాకినాడ, మేజర్ న్యూస్ : గత కొద్ది రోజులుగా కురుస్తున్న అధిక వర్షాల వల్ల అంటు వ్యాధులు ప్రభల కుండా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా అన్ని ఆవాసాల్లో ప్రజారోగ్య పరిరక్షణ, పారిశుద్ధ్య చర్యలను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధికారులను కోరారు.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశాలు శనివారం కాకినాడలోని జడ్పి కార్యాలయ సమావేశ హాలులో జరిగాయి.ఇందులో భాగాంగా ఆర్థిక-ప్రణాళిక, గ్రామీణాభివృద్ధి, విద్య-వైద్యం, పనులు అంశాలుపై 1,2,4,7 స్థాయి సంఘాల సమావేశాలు జడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన, వ్యవసాయం అంశంపై 3వ స్థాయి సంఘ సమావేశం వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, సాంఘిక సంక్షేమం అంశంపై 6వ స్థాయి సంఘ సమావేశం వైస్ చైర్మన్ మేరుగు పద్మలత, స్త్రీ శిశు సంక్షేమం అంశంపై 5వ స్థాయి సంఘ సమావేశం జడ్పిటిసి రొంగల పద్మావతి అధ్యక్షతన జరిగాయి. సమావేశాలను ప్రారంభిస్తూ జడ్పి చైర్మన్ వేణుగోపాలరావు ఇటీవల ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా భారీగా కురుస్తున్న వర్షాల నేపద్యంలో ప్రజారోగ్యం, పారిశుద్యం, ముంపు నివారణ, రహదార్ల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నాలుగు ఉమ్మడి జిల్లాల అధికారులను కోరారు. అలాగే త్రాగునీటి వనరుల క్లీనింగ్, క్లోరినేషన్, నీటి నమూనాల టెస్టింగ్, పైపులైన్ల ల్లోకి డ్రైనేజి కలుషిత నీరు కలవకుండా నివారణ పనులను అన్ని ఆవాసాల్లో విస్తృతంగా చేపట్టాలని పలువులు జడ్పిటిసి సభ్యులు అధికారులను కోరారు. ఇటీవల బెండపూడి, ఎ.కొత్తపల్లి, ఎ.వి.నగరం గ్రామాల్లో డయేరియా ప్రభలిన నేపద్యంలో మరింత అప్రమత్తత అవసరమని సూచించారు. గోదావరి వరద వల్ల పంట భూములు ముంపుకు లోను కాకుండా నివారించేందుకు కాలువలు, డ్రెయిన్లలో గుర్రపు డెక్క తొలగింపును వెంటనే చేపట్టాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు. 3వ స్థాయి సంఘ సమావేశంలో రైతుల నుండి మద్దతు ధరకు కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపు జాప్యం జరుగుతోందని, చెల్లింపులు వేగవంతం చేసి రైతులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని సభ్యులు కోరారు. అలాగే రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. 5వస్థాయి సంఘ సమావేశంలో జిల్లాలో అసంపూర్తిగా నిలిచిపోయిన అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని సభ్యులు కోరారు. 6వ స్థాయి సంఘ సమావేశంలో సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అన్నికనీస సదుపాయాలుఅందేలాచూడాలని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ అధికారులను కోరారు. ఆర్థిక, ప్రణాళిక, పనుల సమీక్షలో నిధుల కొరత వల్ల ప్రారంభించిన పలు పనులు ముందుకు సాగడం లేదని, చేసిన పనులకు బిల్లుల చెల్లింపు జరగటం లేదని జడ్పిటిసి సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు. అలాగే గడచిన 20 నెలలుగా జడ్పిటిసి సభ్యులకు గౌరవవేతన చెల్లింపులు కూడా జరగలేదని చైర్మన్ దృష్టి తెచ్చారు. జడ్పికి రావసిన గ్రాంటులు సత్వర విడుదల కొరకు ప్రభుత్వాన్న కోరి, నిధులు రాగానే అన్ని చెల్లింపులు చేస్తామని చైర్మన్ వేణుగోపాల రావు తెలియజేశారు. జిల్లా నుండే శాసన సభలో ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయనున్నామని ప్రకటించారని, సదరు నిదులు సత్వరం విడుదల చేసేలా జడ్పి ద్వారా కోరదామని వైస్ చైర్మన్ లు బుర్రా అనుబాబు, మేరుగు పద్మలత తెలిపారు.సమావేశాల్లో వివిధ ప్రజా ప్రాధాన్య తాంశాలపై సమగ్రమైన చర్చ జరిగిందని, సభ్యులు చైతన్యవంతంగా పాల్గొన్నారని జడ్పి చైర్మన్ వేణుగోపాలరావు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశాల్లో ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, గిడ్డి సత్యన్నారాయణ, జడ్పి డిప్యూటీ సిఈఓ రామగోపాల్,ఉమ్మడి జిల్లా జడ్పిటిసీలు,కాకినాడ,డా॥బి.ఆర్.అంబేత్కర్-కోనసీమ,తూర్పు గోదావరి, అల్లూరిసీతారామారాజు జిల్లాల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఎమ్మెల్యే శిరీష దేవి జన్మదిన వేడుకలు

- వృద్ధులకు చీరలు పంపిణీ
- రోగులకు పండ్లు రొట్టెలు అందజేత




**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలంలోని, జడ్డంగి, రేవటిపాలెం గ్రామంలో రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి జన్మదినం పురస్కరించుకొని శనివారంటిడిపి నాయకులు గణజాల తాతారావు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు జడ్డంగి పిహెచ్సిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అలానేరేవటి పాలెం గ్రామంలో వృద్ధ మహిళలకు చీరల పంపిణీ చేశారు. తొలి తగా కేక్ కట్ చేసి అభిమానులకు, నాయ కులకు కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు గణజాల తాతారావ్, పీహెచ్ సి మాజీ చైర్మన్ వాసంశెట్టి గంగాధర్, తెలుగుయువత మండల అధ్యక్షుడు బొరంగి అనుదీప్,చెక్కా పండుబాబు, మాజీ సర్పంచ్ కోపూరి రత్నం, జడ్డంగి గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు పులిమెట్ల వెంకట రమణ,సీనియర్ నాయకులు, ఎలిశెట్టిఅప్పలరాజు,యువ నాయకులు తెడ్ల రాంబాబు,సాగిన చిన్నమ్ములు, కంటపురెడ్డి వీరబాబు(శ్రీను), గణజాల మల్లిఖార్జున్, మార్బిడి రామచక్రి, తెడ్ల శ్రీకాంత్,జనసేన మండల నాయకుడు పోకల మల్లిబాబు, కాకర చినబాబు, బంగారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీలకు జాతీయ పతాకావిష్కరణకు అవకాశం కల్పించేందుకు సహకరించాలి

- మంత్రి దుర్గేష్‌కు వినతిపత్రం అందించిన ఎంపీటీసీలు
- సహకరించాలని మంత్రి దుర్గేష్‌ను కోరిన ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్



**పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రజలచే ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులమైన తమకు జాతీయ జెండా ఆవిష్కరణ అవకాశాన్ని కల్పించమని ఎంపీటీసీలు మంత్రి దుర్గేష్ కు శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ కు వినతిపత్రం అందించారు. జూలై 20వ తేదీ పెరవలి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మండలంలో పాల్గొన్న వీరు ఇరువురికి పెరవలి మండల ఎంపీటీసీలు వినతిపత్రం అందిస్తూ ప్రజలు చే ఎన్నుకోబడిన తమకు ఈ అవకాశాన్ని కల్పించాలని తద్వారా తమను కూడా ప్రజాప్రతినిధులుగా గుర్తించాలని వారు కోరారు. దీనిపై స్పందించిన వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ తాను గతంలో కూడా ప్రభుత్వానికి ఈ సమస్యపై నివేదిక ఇచ్చి ఈ అవకాశాన్ని ఎంపీటీసీలకు ఇవ్వాలని అప్పటి ప్రభుత్వ పెద్దలను కోరానని ఇప్పుడు ప్రభుత్వం మారినందున ప్రస్తుత మంత్రివర్యులు దుర్గేష్ ఈ విషయంపై శ్రద్ధ వహించి ఎంపీటీసీలకు జాతీయ పతాకావిష్కరణ చేసే అవకాశాన్ని కల్పించాలన్నారు. దీనిపై స్పందించిన మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ తప్పనిసరిగా ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

## వర్షాలు వరదల్లో ఉద్యానవన పంటలను కంటికి రెప్పలా కాపాడుకోవాలి



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలంలోని కాకరపర్రు, తీపర్రు గ్రామాలలోఇటీవల కురిసిన అధిక వర్షాలకు ముంపు గురైన కూరగాయల తోటలు, పూల తోటలు లను కొవ్వూరు ఉద్యాన అధికారి సిహెచ్ శ్రీనివాస్ జులై 20వ తేదీ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. పెరవలి మండలంలోని కాకరపర్రు మరియు తిపర్రు గ్రామ రైతులతో మాట్లాడుతూ నిలువ ఉన్న అదనపు నీటిని బయటకు పంపి వేయాలి మొక్కలు బలంగా పెరగటానికి పోషకాల మోతాదుని పెంచాలి అన్నారు. వ్యాధికారక శిలింద్రాలను మరియు చీడపీడలు నివారించడానికి తగిన చర్యలు చేపట్టాలి అన్నారు. లేత తోటలో చనిపోయిన మొక్కలను తిరిగి నాటుకోవాలి అన్నారు. ముఖ్యంగాకూరగాయల తోటల్లో పడిపోయిన మొక్కలకు జాగ్రత్తగా నిలబెట్టి మొదలు దగ్గరగా మట్టిని ఎగదోయాలి. 13-0-45 లేదా 2% యూరియా ద్రావణాన్ని రెండు నుంచి మూడుసార్లు మొక్క తడిచేటట్లుగా వారం రోజుల వ్యవధిలో పిచికారి చేసుకోవాలి. తీగ పాదుల లో ఒక శాతం బోర్డు మిశ్రమాన్ని లేదా కాప్రాక్సి క్లోరైడ్ ను మట్టి పూర్తిగా తడిచే లాగా పోయాలి. పూల తోటలో మొక్కలపై 2% లేదా 13-0-45 ను 2-3 సార్లు పిచికారి చేయాలి. ఆకు మచ్చ తెగులు నివారణకు ప్రోపికోనజోల్ ఒక మిల్లి లీటరు నీటికి కలిపి వారం రోజులు వ్యాధుల్లో ఒకటి నుంచి రెండు పర్యాయాలు పిచికారి చేసుకోవాలి. కోతకు సిద్ధంగా ఉన్న పువ్వులు వీలైనంత త్వరగా కోసుకోవాలి. పువ్వులు కోసిన తర్వాత మార్కెట్‌కి పంపే లోగా వాటిని తాత్కాలికంగా బాగా గాలి వెలుతురు వచ్చే ప్రదేశంలో నిలువ చేయాలి. వీలైనంత త్వరగా పువ్వులను మార్కెట్కు పంపాలి. అరటి తోటల్లో మొక్కకు 100 గ్రా. యూరియా మరియు 80 గ్రా మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను 2-3 మూడుసార్లు 20 నుంచి 25 రోజుల కాలవ్యవధిలో వేయాలి. ఆకులు, గెలలపై 0.5% 13-0-45 వారం రోజులు వ్యవధి లో మూడు నుంచి నాలుగు సార్లు పిచికారి చేయాలి. సగం తయారైన గెలలను ఎండిన అరిటాకులతో కట్టి ఉంచి 15 రోజులలోపు కోసి మార్కెట్ చేసుకోవాలి. వెదురు బొంగుల తో ఊతమిచ్చి మొక్కలు పడిపోకుండా చేసుకోవాలి. అరటి దుంపలు కుళ్ళి పోకుండా కాప్రాక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి కలిపి చుట్టూ తడిచేటట్లుగా నేల లో పోయాలి. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది హరిత, దుర్గాప్రసాద్, దిలీప్ మరియు కాకరపర్రు, తీపర్రు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ అన్నపూర్ణాదేవి సేవా సంఘం ఆధ్వర్యంలో భారీ అన్నదానం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ హరీష్ స్పోర్ట్స్ వద్ద డొక్కా సీతమ్మ అన్నపూర్ణాదేవిసేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం ఘనంగా జరిగింది. ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. విందు భోజనం మాదిరిగా బూరి, బెల్లం జాంగ్రీ, కోటయ్య కాజా, బందర్ నేతిమిఠాయి, నాలుగు రకాల స్వీట్లు,పులిహోర, వివిధ రకాల కూరలు, సాంబారు,పెరుగుతో అన్నదానం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలందరూ హాజరై అన్నప్రసాదాలు స్వీకరించారు. డొక్కా సీతమ్మ అన్నపూర్ణాదేవి సేవ సంఘం చైర్మన్ తలాటం హరీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి శనివారం కాకినాడ నగరవాసులకు మంచి భోజనం అందించేందుకు సేవా సంఘం సిద్ధంగా ఉన్నామని హరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజి కవేత్త కస్తూరి పట్టాభి రామయ్య, కరప తాతీయులు, సంఘ సేవకు రాలు, చార్లీ, అనసూయ రాజకుమారి, పిడకా శేషు, హరీష్ స్పోర్ట్స్ శ్రీను, మణికంఠ, కృష్ణవేణి, అన్న ప్రసాదాన్ని దగ్గరుండి వడ్డించారు.ఈ సందర్భంగాఅన్నదాన కార్యక్రమం నిర్వహించిన సేవా సంఘం సభ్యులకు భోజనాన్ని స్వీకరించిన నగరవాసులు కృతజతలు తెలిపారు.ఈఅన్నదాన కార్యక్రమానికి సహాయ సహకారాలు కోటయ్య స్వీట్స్అధినేతచిట్టిపెద్దిరామకుమార్, కర్నూలు కు చెందిన కొణిదెల గాయత్రి, పినిశెట్టి సురేష్, పట్టాభిరామయ్య అందించారు.

## ప్రకృతి వ్యవసాయ వాలంటీర్లను అభినందించిన ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్



**పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి మొత్తం దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో వచ్చినందుకు మనందరం గర్వపడాలని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ అన్నారు. జూలై 20వ తేదీ శనివారం తనను కలిసిన ప్రకృతి వ్యవసాయ వాలంటీర్లను ఆయన అభినందిస్తూ దేశంలోనే ప్రథమస్థానం రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారి నుండి ప్రకృతి వ్యవసాయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు వాలంటీర్లు తెలిపిన వివరాలు ప్రకారం నిడదవోలు నియోజకవర్గంలో మూడు మండలాలకు సంబంధించి 36 మంది ప్రకృతి వ్యవసాయ వాలంటీర్లు ఉన్నారని వారందరూ ప్రతి గ్రామంలోనూ ఎరువులు పురుగు మందులు క్రిమిసంహారక పురుగు మందులకు వ్యతిరేకంగా రైతులను చైతన్యవంతం చేస్తున్నారని క్రిమిసంహారమందులకు ప్రత్యామ్నాయంగా ఆవు మూత్రం ఆవు పేడతో చేసేవి ఆకు రసాయనాలు ఆవు మాత్రంతో తయారు చేసే కషాయాలను ఎలా వాడాలో రైతులకు ప్రయోగాత్మకంగా వివరిస్తున్నామని తద్వారా మన నియోజకవర్గంలో 500 మంది రైతులను ప్రకృతి వ్యవసాయానికి ఒప్పించగలిగామని వారి ద్వారా నిడదవోలు నియోజకవర్గం లో 500 ఎకరాల పంట భూమి సాగు అవుతుందని వారు తెలియజేశారు. అయితే ఇంతగా కష్టపడుతున్న తమకు అవార్డులు వస్తున్నాయి గాని తమకు గత 16 నెలల నుండి జీతాలు రావటం లేదని వారు ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ ఉన్నతాధికారులతో తక్షణమే చరవాణిలో మాట్లాడి వాలంటీర్ల జీతాల సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. త్వరలో తాను ప్రయోగాత్మకంగా ప్రకృతి వ్యవసాయం చేసే వ్యవసాయక్షేత్రాన్ని పరిశీలిస్తానని అన్నారు. జీతాలు లేట్ అయినా అంకితభావంతో పనిచేస్తున్న అందరికీ అభినందనలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండల పరిషత్ అధ్యక్షులు కార్చెర్ల సీతారాం ప్రసాద్ ఎంపీడీవో కే హిమామహేశ్వరి జడ్పిటిసి కొమ్మిశెట్టి రామాంజని కిచ్చు సూపరిండెంట్ సింగంశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఈ.బి.ఎల్ నాయుడుకు ఉత్తమ సేవా పురస్కారం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ మరియు పిజి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు గౌరవప్రదమైన ఇండియన్ రెడ్‌క్రాస్ అవార్డును కాకినాడ జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ సగిలి షాన్ మోహన్ ఐఏఎస్ చేతుల మీదుగా అందుకున్నారని ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి తెలిపారు. కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం కలెక్టరేట్ మీటింగ్ హాల్లో రెడ్ క్రాస్ చైర్మన్ వైడి.రామారావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఉత్తమ సేవలు అందించిన యూత్ రెడ్ క్రాస్ మరియు జూనియర్ రెడ్‌క్రాస్ విభాగాలకు ఉత్తమ సేవ పురస్కారాలు అందించారు.ఈ పురస్కారాలలో ఆదిత్య డిగ్రీ కళాశాల యూత్ రెడ్‌క్రాస్‌విభాగం ఉత్తమ సేవలను అందించడంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ సగిలి షాన్ మోహన్ ఐఏఎస్ చేతుల మీదుగా ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు.కళాశాలలో పలు రక్తదాన శిబిరాలు, సామాజిక అవగాహన కార్యక్రమాలతోపాటు రెడ్‌క్రాస్ సొసైటీలో వంద శాతం సభ్యత్వ నమోదు చేసినందుకు గానూ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ కాకినాడలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ డిగ్రీ కళాశాలల్లో యూత్ రెడ్‌క్రాస్ వింగ్స్ ద్వారా రక్తదానం, ప్రథమ చికిత్స, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మెళుకువలు వంటి అనేక సామాజిక కార్యకలాపాలను విద్యార్థులకు తెలియజేస్తూ, వారిని సామాజిక బాధ్యత గల వ్యక్తులుగా మార్చేలా చేసిందని అన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలలో చదువుతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. పురస్కారానికి ఎంపిక చేసిన ఐఆర్సిఎస్ చైర్మన్ వై డి రామారావుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ నాయుడును ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఐఆర్సిఎస్ నోడల్ ఆఫీసర్ తేజేశ్వరరావు, శాఖాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు అభినందించారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ చదరంగ దినోత్సవం

- చదరంగం మానసిక సామర్థ్యాన్ని పెంచుతుంది
- డాక్టర్ అడ్డాల సత్యనారాయణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ చదరంగ దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. అంతర్జాతీయ చదరంగం దినోత్సవంగా జరుపుకోవాలనే ఆలోచన యునెస్కోచే ప్రతిపాదించబడింది. ప్రపంచవ్యాప్తంగా చెస్ ఈవెంట్‌లు మరియు పోటీలను నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు చదరంగం పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మహిళా భాగంలో ఎం నిర్మల, బి నిత్య సంతోషి, పురుషుల విభాగంలో డి దివాకర్ ఎన్ సద్గురు స్వామి వరుసగా ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య నిపుణులు, రాష్ట్ర ఐడిఎ సిథిహెచ్ కన్వీనర్ మరియు చదరంగ క్రీడాకారులైన డాక్టర్ అడ్డాల సత్యనారాయణ విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ క్రీడలు జీవితంలో ఒక భాగం కావాలని , చదరంగం మానసిక సామర్థ్యాన్ని పెంచే ఆట అని విద్యార్థులు ఆటలలో రాణించాలని అన్నారు. విజేతలకు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు ఆటలకు ప్రత్యేక ప్రాధాన్యం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ విభాగాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల కార్యదర్శి డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులు టీ తేజేశ్వరరావు మరియు దివాకర్ రావు పాల్గొన్నారు

# గత వైసిపి పాలనలో మా గ్రామాలను నిర్లక్ష్యం చేశారు

- మంత్రి దుర్గేష్‌కు మొరపెట్టుకున్న నల్లాకులవారిపాలెంపాలెం కొత్తపల్లి గ్రామాల సర్పంచులు



**పెరవలి, మేజర్ న్యూస్ :** గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో తెలుగుదేశం సర్పంచులు గెలిచిన నల్లకులవారిపాలెం కొత్తపల్లి గ్రామాల పై నిర్లక్ష్యం వహించి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేటట్టు చేశారని నల్లాకులవారిపాలెం సర్పంచ్ నల్లాకుల వెంకటేశ్వరరావు (కోటా శ్రీను) మంత్రి దుర్గేష్ కు మొరపెట్టుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం సర్వసభ్య సమావేశం జూలై 20వ తేదీ పెరవలి మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిధి గా హాజరయ్యారు. ఈ సమావేశానికి హాజరైన ఈ గ్రామాల సర్పంచులు మంత్రి దుర్గేష్ కు తమ సమస్యలపైమొరపెట్టుకున్నారు. తమ గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని కనీసం బ్లీచింగ్ పౌడర్ కొనాలన్నా తమకు అధికారం లేకుండా పోయిందని వారు వాపోయారు. అధికారులు కూడా ప్రోటోకాల్ పాటించేవారు కాదని తమకు కనీస గౌరవం కల్పించలేదని వారు మంత్రికి తెలియజేశారు. తమ గ్రామంలో డ్రైనేజీ సమస్యలు కరెంటు కష్టాలు ఉన్నాయని వారు మంత్రికి నివేదించారు. ఇప్పుడు ఉమ్మడి ప్రభుత్వం వచ్చింది కాబట్టి జరిగిన నష్ట నివారణ చర్యలు తీసుకుని తమ గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ వహించి తమ గ్రామాలలో మీరు పర్యటించి మా గ్రామ సమస్యలు తీర్చాలని వారు కోరారు. దీనికి దీనిపై స్పందించిన మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు గౌరవం ఇవ్వవలసిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజా ప్రతినిధులకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన హక్కులు అధికారాలు వారికి ఇవ్వాలని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం నిరంకుశ ప్రభుత్వం కాదని అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించకూడదని ప్రజా ప్రతినిధులతో కలుపుకుని వెళ్లాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండల సభ్యులు వంక రవీంద్రనాథ్, పెరవలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కార్చెర్ల సీతారాం ప్రసాద్, జడ్పిటిసి కొమ్మిశెట్టి రామాంజిని కిచ్చు, పెరవలి మండలం స్పెషల్ ఆఫీసర్ సునీల్ వినయ్, ఎంపీడీవో కే హిమామహేశ్వరి, ఎమ్మార్వో డి సుధ, సూపరిండెంట్ సింగంశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో దళితులకు జరిగిన అన్యాయంపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతా శ్యామ్ డిమాండ్



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** ఈనెల 22నుండి జరిగే శాసనసభ సమావేశంలలో గత ప్రభుత్వంలో దళితుల పై జరిగిన దాడులు, హత్యలు, ఆత్మహత్యలకు సంబందించి శ్వేతాపత్రం విడుదల చెయ్యాలని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతా శ్యామ్ రవి ప్రకాష్ డిమాండ్ చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి ఫైశ్వేతా పత్రాలు విడుదల చేయాలనుకోరారు.

గత ప్రభుత్వంలో అధిక జనులకు జరిగిన అన్యాయలపై కూడా స్పందించాలని కోరారు.డాక్టర్ సుధాకర్, ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యాం హత్యలు మరియు కోడి కత్తిశ్రీను బెయిల్ విషయంలో జరిగిన అన్యాయాలను బయటకు తీయాలి అన్నారు. గుంటూరులో నడిరోడ్డుపై రమ్య హత్య, దొమ్మరులో బొంతా మహీంద్రా ఆత్మహత్య మొదలగు వాటిపై శ్వేతా పత్రం విడుదల చేసి అసెంబ్లీలో చర్చించాలని రవిప్రకాష్ డిమాండ్ చేసారు.

## స్టీరింగ్ ఫెయిల్ అయి కాల్వలోకి తిరగబడ్డ బివిసి ఇంజనీరింగ్ కాలేజ్ బస్సు



- తప్పిన పెను ప్రమాదం

**అమలాపురం, మేజర్ న్యూస్ :** బివిసి ఇంజనీరింగ్ కాలేజ్ బస్సు శనివారం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం సరిపల్లి వద్ద కాలువలో తిరగబడింది. కాలేజీ నుండి విద్యార్థులను ఇంటి దగ్గర దింపి వస్తుండగా రోడ్డు మధ్యలో బస్సు స్టీరింగ్ ఫెయిల్ అవడంతో బస్సు ఒక్కసారిగా కాలువలోకి పల్టీలు కొట్టింది. బస్సులో పలువురు విద్యార్థులు ఉండగా ఎవరికి ఏమి కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద సమయంలో ఎదురుగా ఏమీ రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బివిసి ఇంజనీరింగ్ కాలేజ్ బస్సులు తరచూ ప్రమాదాల గురవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలోను రన్నింగ్ లో ఉండగా బస్సు టైర్లు ఊడిపోవడం, మరోచోట బస్సులో మంటలు చెలరేగడం ఇదే ఇంజనీరింగ్ కాలేజ్ బస్సులో సంభవించాయని గుర్తు చేస్తున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా ఆర్టీవో అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వినవస్తున్నాయి.

## ముంపు బారి నుండి మా పంటచేలను రక్షించండి

- మంత్రి దుర్గేష్‌కు వినతిపత్రం ఇచ్చిన అన్నవరప్పాడు ఎంపీటీసీ



**పెరవలి, మేజర్ న్యూస్ :** తుఫాను దాటికి మునిగిన పంట చేలను కాపాడి మురుగునీటి సరఫరామెరుగుపరచండి అని అన్నవరప్పాడు ఎంపిటిసి ఆకుల అనంతలక్ష్మి సుబ్బారాయుడు నిడదవోలు శాసనసభ్యులు రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు వినతి పత్రం అందించారు. జూలై 20వ తేదీ పెరవలి మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి దుర్గేష్‌కు అన్నవరప్పాడుగ్రామానికి సంబంధించిన సమ స్యలపై ఆ గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు ఆకుల అనంతలక్ష్మి సుబ్బారాయుడు వినతి పత్రం అందించారు. దీనిపై స్పందించిన మంత్రి దుర్గేష్ వెంటనే అధికారులను ఈ విషయంపై తగు చర్యలు తీసుకోమని ఆదేశించారు.

# ఎడతెరిపి లేని వర్షాలతో పొంగిన కొండ వాగులు







- గిరిజన గ్రామాలకు రాకపోకలు బంద్
- గల్లంతైన గిరిజనుడు - అస్తవ్యస్తంగా జనజీవనం
- భూపతిపాలెం డ్యాం గేట్లు ఎత్తి నీరు విడుదల

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గత వారం రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండడంతో అనేక కొండ వాగులు ఉప్పంగి ప్రవహిస్తున్నాయి. దీంతో వందలాది గిరిజన గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీతపల్లి వాగుతో పాటు అనేక కొండ వాగులు ఉప్పంగి వరదనీరు ఉధృతంగా జలాశయాల్లోకి చేరడంతో గేట్లు ఎత్తి మీరు దిగువకు విడుదల చేస్తున్నారు. రంపచోడవరం సమీపంలోని భూపతి పాలెం జలాశయంలోకి వరదనీరు భారీగా చేరి ప్రమాద స్థాయి కి చేరుకోవడంతో గేట్లు ఎత్తి వరదనీరు దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో కొండ వాగులపై కట్టిన కల్వర్టులు పై నుండి వరదనీరు ప్రవహించడంతో ప్రజల రాకపోకలుకు ఇబ్బందిగా మారింది. కాగా ఐ పోలవరం సమీపంలోని సీతపల్లి వాగులో చేపల వేటకు వెళ్లిన బి.వెల మల కోట గ్రామానికి చెందిన ఒక గిరిజనుడు గల్లంతు కావడంతో గాలింపు చర్యలు చేపట్టారు. అలాగే రంపచోడవరం- మారేడుమిల్లి ప్రధాన రహదారిలో సున్నంపాడు వద్ద వాహనాలపై విద్యుత్ స్తంభాలు, వైర్లు పడడంతో పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. ఈ సంఘటన వల్ల ఈ రహదారిలో వాహనాల రాకపోకలకు కొన్ని గంటలు అంతరాయం ఏర్పడింది. మరోవైపు గోదావరి నది ఉధృతంగా ప్రవహించడంతో నది తీరంలోని గిరిజన గ్రామాల ప్రజలు భయం భయంగా జీవనం సాగిస్తున్నారు. భారీ వర్షాలు వరదల కారణంగా వందలాది గిరిజన గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు చీకట్లో కాలం గడుపుతున్నారు. దేవీపట్నం మండలం పి.గొందూరు వద్ద గోదావరి నది తీరంలోని పోచమ్మ అమ్మవారి ఆలయం పూర్తిగా నీట మునిగింది. భక్తులు ఎవరూ అమ్మవారి దర్శనం కోసం రావద్దు అని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు. వర్షాలు ఎక్కువగా పడి కొండ చరియలు రహదారికి ఇరువైపులా పడుకున్నందుకు మారేడుమిల్లి-చింతూరు ఘాట్ రోడ్డులో రాత్రి పూట వాహనాలు రాకపోకలు నిలిపివేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కొండ వాగులు పొంగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు సూచిస్తున్నారు.



## మంత్రి దుర్గేష్‌కు అభినందనలు తెలియజేసిన పెరవలి మండల సర్పంచులు



**పెరవలి, మేజర్ న్యూస్ :** సర్వసభ్య సమావేశము జూలై 20వ తేదీ శనివారం పెరవలి మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశానికి తొలిసారిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం,సాంస్కృతిక శాఖ మరియు సినిమ ఫోటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు,నిడదవోలు శాసనసభ్యులైన కందుల దుర్గేష్‌కు పెరవలి మండల సర్పంచులుపుష్పగుచ్ఛమిచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నడిపల్లి గ్రామ సర్పంచ్ బీరా సత్యవేణి రాజు, కానూరు గ్రామ సర్పంచ్ భావన మధుపూర్ణ చందు, అజ్జరం గ్రామ సర్పంచ్ సుధా భూషణం, ముక్కామల గ్రామ సర్పంచ్ కేతా త్రిమూర్తులు, పెరవలి గ్రామ సర్పంచ్ గంగోలు సీతమ్మ జోసెఫ్, ఖండవల్లి గ్రామ సర్పంచ్ పులిదిండి నాగరాజు, నల్లాకులవారిపాలెం సర్పంచ్ నల్లకుల వెంకటేశ్వరరావు, కాకరపర్రు గ్రామ సర్పంచ్ గుబ్బల ఆదిలక్ష్మి శ్రీనివాస్, వెంకటరాయపురంసర్పంచ్‌పోలిశెట్టిబాలాజీ,తీపర్రు,సర్పంచులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

- ఒమ్మి బిందుమాధవి రఘురామ్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశంలో మండలంలోని పలు సమస్యలు అధికారుల దృష్టికి జగ్గంపేట మండలంలోని పలు సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఈరోజు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశంలో జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ కోరారు.జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన స్థాయీ సంఘాల సమావేశంలో రైతాంగానికి ఉపయోగపడే తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మత్తులు విషయంలో తగు చర్యలు తీసుకొని ఈ పంటకే నీరు అందించాలని కోరారు.జగ్గంపేట ముంపు కు కారణం అవుతున్న వీరమ్మ చెరువు వాలు పూడికతీత పనులు చేపట్టి రిటైనింగ్ వాలు నిర్మాణం చేపట్టాలని కోరారు.గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల రీత్యా రైతాంగం నష్టపోకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో డయేరియా కేసులు పెద్ద ఎత్తున నమోదు అవుతున్నాయని వైద్య పరంగా తగు చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను కోరారు, డయేరియాకు కారణం అవుతున్న త్రాగు నీటికి సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యు యస్ అధికారులను కోరారు, పారిశుధ్యం మీద తగు చర్యలు తీసుకోవాలని పంచాయితీ రాజ్ అధికారులను కోరారు. జగ్గంపేట పట్టణంలో జలజీవన్ మిషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, జగ్గంపేట మండలానికి త్రాగునీటికి ప్రధాన ఆధారం అయిన బావవరం పంపింగ్ స్కీమ్ కు సంబంధించి విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని దానివలన త్రాగునీటికి ఇబ్బంది అవుతుందని అక్కడ అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు.జగ్గంపేట మండలంలో నిర్మాణం మధ్యలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల సేవలు అభినందనీయం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సమాజంలో ఉన్నతమైన డాక్టర్లుగా తీర్చిదిద్దిన రంగరాయ మెడికల్ కాలేజీ 1980 బ్యాచ్ 60 లక్షల రూపాయలతో పారా క్లినికల్ లెక్చర్ హాల్స్ ఆధుని కరించడం అభినందనీయమని రామకోస ప్రెసిడెంట్ డాక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. కాకినాడ జిఆర్టి హోటల్లో రంగరాయ మెడికల్ కాలేజ్ 1980 బ్యాచ్ కార్యక్రమం జరిగింది. బ్యాచ్ హెడ్ కే.గురునాథరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రామకోస ప్రెసిడెంట్ డాక్టర్ ఆనంద్, సెక్రెటరీ డాక్టర్ ఆదిత్య సత్య ప్రసన్న పాల్గొని 1980 రంగరాయన్స్ పూర్వ విద్యార్థులు కాలేజీకి చేసిన సేవలను ప్రశంసించారు. డాక్టర్ కే.గురునాథరావు మాట్లాడుతూ కోరిన వెంటనే బ్యాచ్ మేట్స్ అంతా స్పందించి ఒక్కొక్కరు లక్ష రూపాయలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా గ్రూప్ ఫోటో తీయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వార వెంకట్రావు, డాక్టర్ శేషగిరిరావు, డాక్టర్ జిఎస్ఎన్ మూర్తి, పలువురు బ్యాచ్ మేట్స్ పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం స్థానిక గ్రామ సచివాలయం ఆవరణలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, జడ్పిటిసి వి జ్యోతి ఆధ్వర్యంలో మన ఏజెన్సీ ముద్దుబిడ్డ మిరియాల శిరీష దేవి జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుక కార్యక్రమం పండగ వాతావరణం తలపించింది. కార్యక్రమంలో అంకం రవికుమార్, నోరి దత్తాత్రేయ,జట్టు మధు, మరి చర్ల శ్రీను, కాసులమ్మ,, అద్దెపల్లి చిన్నారావు యోహాను, పెద్దాడ నూకరాజు, మరిడియ్య వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్తికేయ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్‌లో ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామ శివారు ఓవర్ బ్రిడ్జి సర్వీస్ రోడ్‌లో గల కార్తికేయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ సేవలను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్‌లు ప్రారంభించారు.విశిష్ట అతిథిగా హాజరైన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ పేదవారు అధికంగా ఉండే మెట్ట ప్రాంతంలో రెండు హాస్పిటల్స్‌లో ఆరోగ్యశ్రీ సేవలు రావడం అభినందనీయమని, శనివారం కార్తికేయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో గైనకాలజీ, పిడియాట్రిక్, సాధారణ వ్యాధుల చికిత్స, పోలిట్రామ, ఆర్థోపెడిక్ వంటి వ్యాధులకు ఆరోగ్యశ్రీ కల్పించి పేదలకు ఉచిత వైద్యం అందించడమే కాకుండా ముఖ్యంగా డాక్టర్ అవినాష్ తక్కువ ఫీజుతో పేదలకు మెరుగైన వైద్యం అందించి సేవా నిరతని చాటుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్, కోర్పు లచ్చయ్య దొర, కార్తికేయ హాస్పిటల్ ఎండి కూళ్ల వెంకటరమణ,ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, నీలాద్రి రావు పేట సర్పంచ్ ములంపాక సురేష్ , కార్యదర్శి తరంగిణి ,జాస్తి వసంత్, అడబాల ఆంజనేయులు, దొమ్మా శ్రీను, సూరంపాలెం బాలు, కందుల బాబ్జి, కొత్త కొండ బాబు, సుంకవిల్లి రాజు, వేములకొండ జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యాలతో అన్నదాతలకు ఎంత కష్టం, ఎంత నష్టం

- ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏటా నష్టపోతున్న అన్నదాతలు
- రైతులకు అండగా మేముంటాం
- ఎమ్మెల్యే బండారు



**ఆలమూరు, మేజర్‌న్యూస్ :** ప్రకృతి వైపరీత్యాలు వల్ల అన్నదాతలకు ఏటా భారీ నష్టం వాటిల్లుతుందని వారికి ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హామీ ఇచ్చారు. గత వారం రోజులుగా భారీ వర్షాలతో నష్టాల పాలైన రైతుల్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఓదార్చారు. ఆలమూరు మండలం పెనికేరు, మోదుకూరు, గుమ్మిలేరు, ఆలమూరు గ్రామాల్లో ముంపుకు గురైన పంట పొలాలను ఆయన క్షేత్రస్థాయిలో అధికారులు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. మోకాలు లోతులో నీరు నిలిచిపోయిన పంట పొలాలను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. రైతులతో మాట్లాడి వారి కష్టనష్టాలను తెలుసుకొని భరోసా అందించారు. ముంపు నీరు పంట పొలాల నుంచి బయటకు వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.భారీ వర్షాల వల్ల ఏర్పడిన నష్టాన్ని వచ్చే శాసనసభ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుల దృష్టికి తీసుకుని వెళ్తానని ఆయన అన్నారు. వర్షాల వల్ల వ్యాధులువ్యాపించే అవకాశం ఉంది గనుక ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కాచిన నీటిని తాగడం, పరిశుభ్రత పాటించడం చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## కలెక్టర్ షాన్‌మోహన్‌ను కలిసిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శనివారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా పెదపూడి మండలానికి సంబంధించి భారీ వర్షాలు, తుఫానుల సందర్భాల్లో పంట పొలాలు ముంపుకు గురై రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. డ్రైనేజిలు, ఇరిగేషన్ కాలువల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# స్పోర్ట్స్ యోగాలో విద్యార్థులను ప్రోత్సాహించండి



- ఎ.పి. యోగా విద్యా పీఠం రాష్ట్ర అధ్యక్షులు చిట్టూరి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్పోర్ట్స్ యోగాలో విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ఉజ్వల భవిష్యత్ ను విద్యార్థులకు అందించవచ్చునని ఆంధ్రప్రదేశ్ యోగా విద్యాపీఠం రాష్ట్ర అధ్యక్షులు చిట్టూరి చిట్టిబాబు పిలుపునిచ్చారు. స్థానిక జగన్నాధపురం కాకినాడలో గల అంతర్జాతీయ యోగా క్రీడాకారుల తయారి కేంద్రం "రాక్ యోగా అకాడమీ" ఆధ్వర్యంలో అకాడమీ వ్యవస్థాపకుడు, జాతీయ యోగాసన కోచ్ ధర్మాడి డి.ఎస్. ప్రసాద్ అధ్యక్షతన జరిగిన "ఉచిత స్పోర్ట్స్ యోగ అవగాహన సదస్సు"కు యోగా గురు, ఎ.పి.వై.వి.పి.రాష్ట్ర అధ్యక్షులు చిట్టూరి చిట్టిబాబు ముఖ్య అతిధిగా విచ్చేసి, నగరంలోని ఔత్సాహిక యోగా క్రీడాకారులకు, తల్లిదండ్రులకు 'స్పోర్ట్స్ యోగా- దాని ప్రయోజనాలు' పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా యోగా గురు చిట్టూరి మాట్లాడుతూ 2036 లో అహ్మదాబాద్ లో నిర్వహించబోయే అంతర్జాతీయ ఒలింపిక్ పోటీలలో "యోగ క్రీడ"కు స్థానం కల్పించడం జాతీయ యోగ క్రీడకారులకు ఒక సువర్ణవకాశమని, ఒలింపిక్ లో సత్తా చాటడానికి ప్రణాలికబద్ధమైన, దీర్ఘకాలిక కఠోర శిక్షణ,సాధనలు అవసరమన్నారు. స్పోర్ట్స్ యోగా విద్యార్థులు భారత ప్రభుత్వ సంస్థ ఖేలో ఇండియా నిర్వహించే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని, విజయం సాధించడం ద్వారా ప్రభుత్వ ఉన్నత ఉద్యోగావకాశాలను ఆర్థిక ప్రయోజనాలను అందిపుచ్చుకోవచ్చునని యోగా గురు చిట్టిబాబు పేర్కొన్నారు.జాతీయ యోగాసన కోచ్ ధర్మాడి డి.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ రాక్ అకాడమీలో అంతర్జాతీయ స్థాయి యోగ పతకాలే లక్ష్యంగా ఆర్టిస్టిక్ యోగా,రిథమిక్ యోగా,ట్రెడిషనల్ యోగా అంశాలలో సోలో, పెయిర్ విభాగాలలో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ జిల్లా విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలకు ఈ సందర్భంగా డి.ఎస్. ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి యోగ క్రీడ పోటీలలో సత్తా చాటిన కె.భాస్కర్ సాయి,జి.లహరి దుర్గ, ఆర్.చైత్ర వాసుకి, పి.లోవరాజు,పి.హరిప్రసాద్, పి.కృష్ణ అంజి,నందకిషోర్, మౌళి,సోని లను అతిథుల చేతుల మీదుగా సత్కరించడమైనది.ఈ సదస్సుకు ప్రత్యేక అతిథులుగా కిక్ బాక్సింగ్ ప్రో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,వెల్నెస్ కోచ్ పినపోతు శ్రీనివాస్, ఆయుష్ వెల్నెస్ కోచ్ లు యేలూరి శివశంకర్, కొవ్వూరి శివప్రసాద్, కె.విజయ్‌కుమార్ లు పాల్గొన్నారు. అధికసంఖ్య లో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

- వర్షపు నీరు నిల్వలేకుండా చర్యలు - కమిషనర్ జే.వెంకటరావు
- పలు ప్రాంతాలలో పర్యటన







**కాకినాడ,మేజర్‌న్యూస్ :** వర్షాల నేపథ్యంలో ప్రజలు తగిన ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు సూచించారు. వర్షాల నేపథ్యంలో శనివారంఆయనకొత్తపేట మార్కెట్, ఫౌండేషన్ హాస్పిటల్ రోడ్డు, ఎన్ఎఫ్‌సిఎల్ రోడ్ ప్రాంతాలలో పర్యటించారు.వర్షపు నీరు నిలువ లేకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. డ్రైనేజీలను పరిశీలించారు.వర్షాలకారణంగా డ్రైనేజీలలో నీరు స్తంభించిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. బొందగుంట లోని వెహికల్ యార్డ్ ప్రాంతాన్ని కూడా కమిషనర్ సందర్శించారు.ఈసందర్భంగాకమిషనర్ మాట్లాడుతూ వర్షపు నీరు నిలిచిపోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నామన్నారు.ఎక్కడైనా ముంపు సమస్య ఉంటే సత్వరమే పరిష్కరించేలా ఆదేశాలు ఇచ్చినట్లు కమిషనర్ తెలియజేశారు. ఇంకా ఒకటి రెండు రోజులపాటు వర్షాల ప్రభావం ఉండే అవకాశం ఉందని, ప్రజలు కూడా తగిన ముందస్తుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కాచి చల్లార్చిన నీరు త్రాగడం, వేడిగా ఉండే ఆహారాన్ని భుజించడం, పరిసరాల పరిశుభ్రత, బయట నుంచి మాంసాహారాన్ని తీసుకోకుండా దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటువంటి జాగ్రత్తలు పాటిస్తే డయేరియా వంటి సమస్యల బారిన పడకుండా ఉండవచ్చునన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎంహెచ్ఓ డాక్టర్ పృద్విచరణ్, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ లాజర్ తదితరులున్నారు.

# డా. బి.ఈ.బి.ఎల్.నాయుడుకు ఉత్తమ సేవా పురస్కారం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ, పిజి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా.బిఈవిఎల్ నాయుడు గౌరవప్రదమైన ఇండియన్ రెడ్‌క్రాస్ అవార్డును కాకినాడ జిల్లా కలెక్టరు, జిల్లా మేజిస్ట్రేట్ సగిలి షాన్ మోహన్ చేతుల మీదుగా అందుకున్నారని ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ ఛైర్మన్ డా.నల్లమిల్లి సుగుణా రెడ్డి తెలిపారు. కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం కలెక్టరేట్ మీటింగ్ హాల్లో రెడ్‌క్రాస్ చైర్మన్ వై.డి.రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఉత్తమ సేవలు అందించిన యూత్ రెడ్ క్రాస్ జూనియర్ రెడ్ క్రాస్ విభాగాలకు ఉత్తమ సేవా పురస్కారాలు అందించారు. ఈ పురస్కారాలలో ఆదిత్య డిగ్రీ కళాశాల యూత్ రెడ్ క్రాస్ విభాగం ఉత్తమ సేవలను అందించడంలో ప్రథమ స్థానంలో నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా కలెక్టరు జిల్లా మేజిస్ట్రేట్ సగిలి షాన్‌మోహన్ చేతుల మీదుగా ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా. బిఈవిఎల్ నాయుడు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. కళాశాలలో పలు రక్తదాన శిబిరాలు, సామాజిక అవగాహన కార్యక్రమాలతోపాటు రెడ్‌క్రాస్ సొసైటీలో వంద శాతం సభ్యత్వ నమోదు చేసినందుకుగానూ ఈ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ కాకినాడలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ డిగ్రీ కళాశాలల్లో యూత్ రెడ్‌క్రాస్ వింగ్స్ ద్వారా రక్తదానం, ప్రథమ చికిత్స, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మెళుకువలు వంటి అనేక సామాజిక కార్యకలాపాలను విద్యార్థులకు తెలియజేస్తూ, వారిని సామాజిక బాధ్యత గల వ్యక్తులుగా మార్చేలా చేసిందని అన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలలో విద్యతోపాటు సేవా కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. పురస్కారానికి ఎంపిక చేసిన ఐఆర్‌సీఎస్ చైర్మన్ వై.డి. రామారావు కు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా డైరెక్టర్ డా.నాయుడును ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఐఆర్‌సిఎస్ నోడల్ ఆఫీసర్ తేజేశ్వరరావు, శాఖాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

## విద్యార్థి దశ నుండే వాహన చట్టంపై అవగాహన అవసరం -సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** విద్యార్థి దశలోనే మోటార్ వెహికల్ వాహన వినియోగంలో చట్టాలపై అవగాహన తప్పనిసరిని ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలను పాటించాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం బాబు అన్నారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు వాహన చట్టాలపై అవగాహన కల్పించారు. 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వాహన చట్ట వివరాలు అవగాహన చేసుకోవాలని తెలిపారు. అతి వేగంగా వెళ్లడం వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మేరుగ రాజారావు, కె ఎస్ ఆర్ భాస్కర్, న్యాయవాదులు కే సత్యవేణి ,బి ఏ కే ఈశ్వర్ బాబు, జి భాస్కరాచార్యులు, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
ఆదివారం,
21 జూలై 2024



## ముంపుకు గురైన కోర్టు కాంప్లెక్స్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే ముప్పిడి



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** భారీ వర్షాలతో ముంపుకు గురైన కొవ్వూరు కోర్ట్ కాంప్లెక్స్ ప్రాంగణాన్ని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోర్ట్ కాంప్లెక్స్‌లో నిలిచినా నీటిని తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదేవిదంగా నీరు నిలవకుండా శాశ్వత పరిస్కారం చేపడతామని, కోర్టుకు అవసరమైన అదనపు భవనాలు, పోలీస్టేషన్ భవనం నిర్మాణానికి సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్మాణాలకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా అయన పట్టణ పోలీస్ స్టేషన్, కోర్ట్ కాంప్లెక్స్ భవనాలను పరిశీలించారు. అయన వెంట ఎంపిపి కాకర్ల నారాయుడు, నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరీ, కంఠమణి రామకృష్ణ , మద్దిపట్ల శివరామకృష్ణ, దాయన రామకృష్ణ, సూరపనేని చిన్ని, వేమగిరి వెంకటరావు తదితరులు ఉన్నారు.

## శాకంబరీగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న పిఠాపురం పట్టణంలో కోటగుమ్మం సెంటర్లో కొలువైయున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శాకాంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడ మాసం సందర్భంగా శ్రీ వాసవి అమ్మవారిని వివిధ రకాల కాయగూరలతో శాఖంబరిగా అలంకరణ చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఉదయం అమ్మవారికి విశేష అభిషేకాలు, అనంతరం భక్తులకు శాకంబరీ దేవిగా దర్శనమిచ్చేలా ప్రత్యేక అలంకరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి శ్రీ వాసవి అమ్మవారిని దర్శించుకున్నారు. పిఠాపురం పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవి కపుల్స్ క్లబ్ సభ్యులు, వాసవి మహిళా మండలి సభ్యులు అందజేసిన వివిధ రకాల కాయగూరలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆర్యవైశ్య ప్రముఖులు పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వరద ఉధృతి ప్రాంతాల్లో కలెక్టర్ సుడిగాలి పర్యటన

- **పునరావాస కేంద్రాలను, ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు పర్యవేక్షించిన కలెక్టర్**
- **అపరిశుభ్రతకు తావు లేకుండా గ్రామాల్లో పక్కాగా శానిటేషన్ అమలు చేయాలి**
- **జిల్లాలో ఇప్పటివరకు 10 వేల హెక్టార్ల పంట నష్టం వేశాం**
- **ప్రభుత్వాదేశాలు మేరకు నష్టపోయిన రైతాంగానికి ఇన్పుట్ సబ్సిడీ అందించే దిశగా చర్యలు –కలెక్టర్ ప్రశాంతి**

**నల్లజర్ల, మేజర్ న్యూస్ :** జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతా ల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు ముంపు ప్రాంతంలోని కుటుంబాలను చేర్చే విధంగా అధికారులు అవగాహన కల్పించి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు.

శనివారం కలెక్టర్ పి ప్రశాంతి ఇటీవలి భారీగా కురిసిన వర్షాలు వలన వరద ప్రభావిత గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ముంపు ప్రాంతాలలో నీటిని తొలగించేందుకు డ్వామా అధ్వర్యంలో మోటార్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉపాధిహామీ కూలీలు సేవలు వినియోగించుకుని, పునరావాస పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

పునరావాస కేంద్రాలకు వచ్చే నిర్వాసితులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తి సౌకర్యాలను కల్పించాలన్నారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రంకు వచ్చిన వారితో కలెక్టర్ మాట్లాడారు. పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ గ్రామాల్లో పక్కాగా శానిటేషన్ అమలు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం



నల్లజర్ల తాహసిల్దార్ కార్యాలయంలో ఎర్ర కాలువ వరద ఉధృతి వలన పంట నష్టాలపై తీసుకోవలసిన ప్రస్తుత ప్రాథమిక అంశాలపై వ్యవసాయ శాఖ, డ్వామా ఇతర అధికారులతో సమీక్షించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో పంట పొలాలు, లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి కావడానికి వర్షాలు కారణం కాదని, ఎర్ర కాలువ నుంచి వొచ్చిన వరద నీరు కారణం అన్నారు. గత మూడు రోజులుగా నీట మునిగిన పంటల ప్రాథమిక అంచనాలకి రావడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అల్పపీడన ప్రభావంతో జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా ఎర్ర కాలువ వరద ఉధృతి వలన నిడదవోలు, నల్లజర్ల మండలాల్లో కొన్ని గ్రామాలోని పంట పొలాలు ముంపు బారిన పడ్డాయన్నారు. ఈ రెండు మండలాల్లో ప్రాథమిక అంచనా మేరకు సుమారు 10 వేల హెక్టార్లలో వరి పంటకు నష్టం వాటిల్లే ఆకాశము ఉందన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా ఇంజన్లతో తోడించే విధంగా డ్వామా అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించామన్నారు. క్రాప్ డామేజ్‌కి సంబంధించిన ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి తగు ఆదేశాలు రాగానే ఇన్ఫిట్ సబ్సిడీని రైతులకు అందించే విధంగా తగు చర్యలు చేపడతామన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న పునరావాస కేంద్రాలకు రావాలన్నారు. ప్రస్తుతం వర్షాలు అధికంగా ఉన్నందున ప్రజలకు ఏటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించే విధంగా చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. లోతట్టు, ముంపునకు గురైయ్యే గృహాలకు చెందిన ప్రజలను కుటుంబాలని తక్షణం పునరావాస కేంద్రానికి తరలించి ఆహారం, తగిన వైద్యం అందజేయాలన్నారు. ఆయా రీ హాబిటేషన్ కేంద్రాల్లో శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సెక్రెటరీస్‌ను ఆదేశించారు. ఈ పర్యటనలో సమీక్ష సమావేశంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, డ్వామా పీడీ ఏ.. ముఖ లింగం, డి ఎమ్ అండ్ హెచ్ వో డా కే. వేంకటేశ్వర రావు, తహసీల్దార్ పి. కృష్ణా రావు, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు పంచాయతి , సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వర్షాలకు ముంపులో సామర్లకోట కాలనీలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలం,సామర్లకోట పట్టణాల్లో జగనన్న కాలనీ, సాయినగర్, లారీ స్టాండ్, ప్రసన్నంజనేయ నగర్ వంటి ప్రాంతాల్లో రహదారులు ఛిద్రమయ్యాయి. నివాసాల మద్యే వర్షపు జాలాలు నిలిచి ఉండి పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కాగా కాలువల్లో వరద జలాలు ఉధృతి అధికంగా ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి ఇబ్బంది ఎదురైతే స్థానికంగా ఉన్న విఆర్వోల దృష్టికి తీసుకు రావాలని తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఏలేరు గోదావరి కాలువలకు వరద పోటు సామర్లకోట మండలంలో అల్పపీడనం కారణంగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటపొలాలు నీట మునిగాయి. వరద జలాలు భారీగా వచ్చి చేరుకోవడంతో ఏలేరు, గోదావరి కాలువలకు వరద పోటు తగిలింది. ఈ రెండు కారణాలతో లోతట్టు ప్రాంతాలోని పలు గ్రామాల్లో వరి పొలాలు పుంపునకు గురయ్యాయి. మండల పరిధిలో ఇప్పటి వరకూ 30 హెక్టార్‌లలో వెదజల్లే పద్ధతిలోనూ, అయిదు హెక్టార్‌లలో నాట్లు ద్వారా జరిగిన పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయి.

## అప్పలరాజు పేటలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి పంచాయతీకి చెందిన ఉప్పలరాజుపేట గ్రామంలో శనివారం గ్రామస్తులకు ఫ్యామిలీ డాక్టర్ వైద్యం అందించారు. స్థానిక పిహెచ్సి వైద్యాధికారి సుష్మా ఆధ్వర్యంలో వివిధ రుగ్మతలతో బాధపడుతున్న 45 మందికి వైద్య చికిత్స చేసి మందులు అందజేశారు. అనంతరం ఎం ఎల్ పి హెచ్ రామారావు గ్రామంలో అతిసార వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రజలకు వివరించారు. హెచ్ వి లక్ష్మి, ఏఎన్ఎం భవాని, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మయ్య,, 104 డి ఈ ఓ శ్రీనివాస్, పైలెట్ కనకరాజు వైద్య సేవలు అందించారు.

## శాకాంబరి అలంకారానికి భారీ ఏర్పాట్లు




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక త్రిపుర సుందరి ఆలయంలో ఆషాడమాస సందర్భంగా అమ్మవారికి వివిధ రకాల కూరగాయలతో శాకాంబరి అలంకారానికి భారీ ఏర్పాట్లు చేశామని గ్రంధి బాబ్జి తెలిపారు. శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో వివిధ రకాల కూరగాయలు పండ్లతో విశేష అలంకారం చేస్తున్నామని, ఇందుకోసం నాగార్జున ఎరువుల కర్మాగార సిబ్బందితోపాటు చక్రధారి భజన మండలి సభ్యులతోపాటు భక్తులు సుమారు 500 మంది పైగా అలంకార సేవా కార్యక్రమంలో నిమగ్నయ్యారన్నారు. ఆదివారం ఉదయం 6 గంటల నుండి భక్తులకు శాకాంబరీ అలంకారంలోని అమ్మవారి దర్శనానికి ఏర్పాట్లు చేశామని, నగరం ప్రజలందరూ వచ్చి దర్శనం దర్శించుకోవాల్సిందిగా బాబ్జి కోరారు. అనంతరం తీర్థప్రసాదాలు కూడా ఏర్పాటు చేయబడిందని అన్నారు.

## హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** హిందూ ధర్మాన్ని.కాపాడుకోవాల నే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సాయి దత్త నాగానంద సరస్వతీ స్వామీజీ పేర్కొన్నారు. గురుపౌర్ణమి పురస్కరించుకుని పశ్చిమగోదావరి జిల్లా శృంగ వృక్షం దత్త పీఠం.నుండి పిఠాపురం దత్త.పీఠం వరకూ 150 కిలోమీటర్ల మేర చేపట్టిన పాదయాత్ర శనివారం సామర్లకోట చేరుకుంది..ఈ సందర్భంగా సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామంలో చల్లా బుజ్జి ఆధ్వర్యంలో మహిళలు స్వామీజీకి ఘన స్వాగతం పలికారు.. అనంతరం స్వామీజీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సూర్య నమస్కారాలు. చేయడంతో పాటు అగ్నిని పూజించాలని తద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని అన్నారు..గత 18 సంవత్సరాలుగా తాను శృంగవృక్షం దత్త పీఠం నుండి పిఠాపురం దత్తపీఠం వరకూ పాదయాత్ర చేస్తున్నానని ప్రజలలో హిందూ ధర్మం పట్ల అవగాహన కల్పించేందుకు తాను పాదయాత్ర చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామీజీ ని దర్శించుకుని ఆశీర్వచనాలుపొందారు. ఈ కార్యక్రమంలో రేపాక ప్రసాద్, రమణ, సూర్య తదితర భక్త బృంద సభ్యులు పాల్గొన్నారు.

## గోదావరిలో యువకుడు గల్లంతు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు లో రోడ్ కం రైల్ వంతెన సమీపంలో ఉన్న ఎరినమ్మ ఘాట్‌లో గోదావరి నదిలో ఓ యువకుడు గల్లంతైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. నది వద్దకు వెళ్లిన 25 ఏళ్ల పసుపులేటి వంశీ అనే యువకుడు గోదావరిలోకి దిగి గల్లంతయ్యాడు. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అవుపాడు గ్రామానికి చెందిన యువకుడిగా భావిస్తున్నారు. యువకుడి కోసం గోదావరి నదిలో అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు.

## పెద్దాపురం డివిజన్‌లో వర్షపాతం వివరాలు

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం డివిజన్‌లోని 11 మండలాలలో శనివారం ఉదయం నమోదైన వర్షపాతాల వివరాలు. కోటనందూరు మండలం 4.2 మి.మీ., తుని 3.4 మి.మీ., రౌతులపూడి 1.4 మి.మీ., శంఖవరం 2.8 మి.మీ., ఏలేశ్వరం 4.6 మి.మీ., జగ్గంపేట 5.4మి.మీ., కిర్లంపూడి 3.8 మి.మీ., ప్రత్తిపాడు 3.8 మి.మీ., తొండంగి 2.0 మి.మీ., పెద్దాపురం 2.6 మి.మీ., గండేపల్లి 4.6 మి.మీ., వర్షపాతం నమోదైనట్లు ఆర్డీఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## టిడ్కో అపార్ట్‌మెంట్లు పరిశీలించిన ఎమ్మెల్యే చినరాజప్ప



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప శనివారం పెద్దాపురం పట్టణంలో స్థానిక వాలుతిమ్మాపురం వెళ్ళే రహదారిలో నిర్మించిన టిడ్కో అపార్ట్‌మెంటులను జిల్లా జనసేన అధ్యక్షులు తుమ్మల బాబు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబురాజుతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంటు వాసులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయాంలో టిడ్కో ఇళ్ళ నిర్మాణాలపై దృష్టి పెట్టలేదని, దానివల్ల లబ్దిదారులు ఎన్నో ఇబ్బందులకు గురి అయ్యారని ఎమ్మెల్యే చినరాజప్ప అన్నారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంటు వాసులు తెలుపుతూ తమకు బ్యాంకుల నుంచి ఒత్తిడి వస్తుందని, ఆయన దృష్టికి తీసుకురాగా, దీనిపై త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టిలో పెడతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, వార్డు కౌన్సిలర్ యర్ర శ్రీను, జనసేన పట్టణాధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, పలువురు టిడిపి నాయకులు అత్తెం వీరభద్రరావు, కొల్లి దుర్గాప్రసాద్, కొల్లిరాజు, జిగిని రాజుబాబు, అనివిల్లి వెంకటశాస్త్రి, లక్ష్మణ్ దివాకర్, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, టిడ్కో డిఇ పి.రాజు, ఏఇ ఎస్.సుధీర్, మెప్మా సిఎంఎం వెంకటలక్ష్మీ, సిఓలు శ్రీదేవి, ఉమా పార్వతి, సిబ్బంది, టిడ్కో లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అన్యాయం, అసమానతలతో ఏ.పి.లో అమలవుతున్న రిజర్వేషన్లు

- **స్పీకర్‌తోపాటు శాసనసభ్యులందరికీ సోషల్ జస్టిస్ ఫోరమ్ వినతిపత్రం**
- **వాస్తవాలను పరిశీలించి సామాజిక న్యాయం చేయాలని వినతి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** 'సామాజిక అన్యాయంతో, సామాజిక అసమానతలతో ఎ.పి.లో అమలవుతున్న రిజర్వేషన్లు" అనే అంశానికి సంబంధించిన వినతిపత్రాన్ని శనివారం సోషల్ జస్టిస్ ఫోరమ్ పక్షాన "ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని శాసన సభ్యులందరికీ పేరు పేరునా రిజిష్టరు పోస్ట్ ద్వారా స్పీకర్ తో సహా 175 మందికీ" కూడా పంపించడం జరిగిందని సోషల్ జస్టిస్ ఫోరం ఒక ప్రకటనలో తెలియజేసింది. పాలకులు మరియు శాసనకర్తలైన వారంతా మా వినతిపత్రముపై స్పందించి వాస్తవాలను నిశితంగా పరిశీలించి ఎవరికైతే సామాజిక అన్యాయం జరుగుతోందో వారికి సామాజిక న్యాయం చేసేవిధంగానూ, సామాజిక అసమానతలను రూపుమాపి అందరికీ సమన్యాయం చేసేవిధంగానూ ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియా అందరూ సహకరించాలని కోరింది.

ఈ మేరకు సామాజిక ఉద్యమ నాయకులు, రాష్ట్ర ఛైర్మన్ యర్రాకుల తులసీరామ్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ఛైర్మన్ కోటిపల్లి అయ్యప్ప,రాష్ట్ర కో-ఆర్డినేటర్ చెవుల కృష్ణాంజనేయులు,రాష్ట్ర కన్వీనర్ రావి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవలకాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గుడ్ గవర్నెన్స్ కోసం పాలనాపరమైన లోపాలపై ప్రజలనుండి, ప్రజాసంఘాల నుండి ఫిర్యాదులను ఆహ్వానిస్తున్నట్లుగా ప్రకటించడం మిక్కిలి హర్షణీయం, శుభపరిణామం అని, ఆ స్ఫూర్తితోటే మేము దశాబ్దాల కాలం నుండి జరుగుచున్న సామాజిక అన్యాయాన్ని శాస్త్రీయంగా వారిముందుంచుతున్నామన్నారు. జరుగుతున్న లోపాలను, తప్పిదాలను ఎవ్వరూ తెలియజేయకపోతే తప్పులే చట్టబద్ధమైపోయే ప్రమాదముందన్నారు. అత్యంత శాస్త్రీయంగా పరిశీలించిన మేరకు మాత్రమే మా న్యాయమైన డిమాండ్లను, మా వినతి పత్రాన్ని ప్రభుత్వం వారి ముందుంచడమైనదని తెలియజేశారు.

## కంశాలిపాలెం పునరావాస కేంద్రంలో భోజన వసతి

- **పాములు పట్టే వాళ్ళు ద్వారా పట్టుకున్న పాములు**
- **హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు**
- **ఎస్ డి టి కృష్ణా నాయక్**



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** కంసాలి పాలెం పునరావాస కేంద్రంలో ముంపు ప్రాంతంలోని కుటుంబాల వారికి కలెక్టర్ వారి ఆదేశాల మేరకు భోజన వసతి కల్పించడం జరిగిందని కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్.కృష్ణ నాయక్ తెలిపారు శనివారము మధ్యాహ్నం కంసాలి పాలెం ఎంపిపి స్కూలు లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని, మెడికల్ క్యాంపు పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణా నాయక్ వివరాలు తెలియ చేస్తూ, వరద ముంపు వలన ఈగ్రామంలో ను కుటుంబాల జీవన భృతికి ఇబ్బందుల నేపధ్యంలో పునరావాస కేంద్రంలో బస, భోజన సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. శుభ్రత తో కూడి, వేడిగా ఆహారాన్ని అందచెస్తూన్నట్లు తెలిపారు. పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసినా ఆహారాన్ని తినడం జరిగిందన్నారు. వరద ఉధృతి తగ్గే వరకు ఈ కేంద్రాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. వరద ప్రవాహానికి పాములు కొట్టుకొని రావడం జరిగిందని, గ్రామస్తులు భయాందోళనకు గురి కావడంతో విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళమన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించడం తో రాజమండ్రీ నుంచి స్నాకే స్నచెర్ల్స్ (పాములను పట్టుకునే వారు) కంసాలి పాలెం చేరుకుని పాములను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి ఏ. దుర్గేష్, తహసీల్దార్ వి. నాగభూషణం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా రెడ్ క్రాస్ సేవలు రాష్ట్రానికి గర్వ కారణం

– కలెక్టర్ షాన్ మోహన్





**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఎంతో ఉత్కృష్టమయిన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ రాష్ట్రంలో అగ్రగామిగా పేరొందిన మన జిల్లా రెడ్ క్రాస్ కు అధ్యక్షులుగా ఉండటం ఆనందాన్ని ఇస్తోందని కలెక్టర్ సగిలి షాన్ మోహన్ హర్షం వ్యక్తం చేసారు. శనివారం కలెక్టరేట్‌లో జరిగిన రెడ్ క్రాస్ వార్షిక సర్వ సభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన కలెక్టర్ 96 సంవత్సరాలుగాఒక విశిష్టమయిన సేవాసంస్థగా రూపొంది విశేషమయిన ఉన్నత సేవలను అందిస్తున్నందుకు అభినందించారు.2023-24 సంవత్సరంలో ఐ బ్యాంక్ ఏర్పాటు, శిశు సంరక్షణ మహిళా సంక్షేమ నైపుణ్య శిక్షణా భవన నిర్మాణానికి శంకుస్థాపన, ప్రాణ మిత్ర వాలంటీర్ల శిక్షణ వంటి గొప్ప కార్యక్రమాలను నిర్వహించినందుకు అభినందిస్తూ రాబోయే రోజులలో ఆరోగ్యానికి సంబంధించి నైపుణ్య శిక్షణ, స్వచ్ఛతా స్వచ్ఛతా కార్యక్రమాలలో జిల్లా యంత్రాంగంతో కలిసి పనిచేద్దామని సభ్యులకు పిలుపునిచ్చారు.2023-24 సంవత్సరానికి గాను సంస్థ సేవా కార్యక్రమాల నివేదిక, ఆడిటెడ్ అకౌంట్స్,బడ్జెట్ ప్రతిపాదనలును సభ్యులు తమ హర్షధ్వానాలతో ఏకగ్రీవంగా ఆమోదించారు. గత సంవత్సరంలో రెడ్ క్రాస్ సంస్థకు అంబులెన్సు ను అందచేసిన కెఎస్‌పిఎల్ తరపున సివోవో ఎం.మురళీధర్, ప్రాణమిత్ర వాలంటీర్ల శిక్షణకు సహకరించిన ఓఎన్జీసీ ప్రతినిధులు సునీల్ కుమార్, షాదాబ్ అన్వర్, రెడ్ క్రాస్ అంధ విద్యార్థుల పాఠశాలకు విరాళాన్ని అందించిన ఐటిఎస్ కంపెనీ ప్రతినిధులు కస్తూరి రావు, కృష్ణ బాబు మరియు యూత్ జూనియర్ రెడ్ క్రాస్ విభాగాలలో అత్యుత్తమ సేవలను అందించిన ఆదిత్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ బిఇవిఎల్ నాయుడు,పి.ఆర్. కాలేజీ ప్రిన్సిపాల్ బి.వి.తిరుపాణ్యం, పైడా సత్తి రాజు బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుబ్బలక్ష్మి, సెయింట్ ఆన్స్ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ నిర్మల ను కలెక్టర్ ఘనంగా సత్కరించారు. రెడ్ క్రాస్‌కు వారు అందించినటువంటి సేవలను ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డా. ఎన్.సుగుణ, కోశాధికారి ఎన్.వి.వి.ఆర్.కె.ప్రసాద్ బాబు, కార్యదర్శి కే.శివ కుమార్, కార్యవర్గ సభ్యులు, పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామిని దర్శించుకున్న భక్తులు



**పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,07,020/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.27,886/-లు, కేశఖండన ద్వారా రూ.34,440/-, తులాభారం ద్వారా రూ.150/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.10,800/- మొత్తం రూ.1,49,296/-లు స్వామి వారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పెద్దాపురం డివిజన్‌లో వర్షపాతం వివరాలు

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం డివిజన్‌లోని 11 మండలాలలో శనివారం ఉదయం నమోదైన వర్షపాతాల వివరాలు. కోటనందూరు మండలం 4.2 మి.మీ., తుని 3.4 మి.మీ., రౌతులపూడి 1.4 మి.మీ., శంఖవరం 2.8 మి.మీ., ఏలేశ్వరం 4.6 మి.మీ., జగ్గంపేట 5.4మి.మీ., కిర్లంపూడి 3.8 మి.మీ., ప్రత్తిపాడు 3.8 మి.మీ., తొండంగి 2.0 మి.మీ., పెద్దాపురం 2.6 మి.మీ., గండేపల్లి 4.6 మి.మీ., వర్షపాతం నమోదైనట్లు ఆర్డీఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## మినీ గోకులాల ఏర్పాటుకు ధరఖాస్తులు ఆహ్వానం



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారులు, పశు సంవర్ధక శాఖ ఏడి ఆదేశాల మేరకు పెద్దాపురం మండలంలోని ఆనూరు పశు వైద్యాధికారి పరిధిలో గల గ్రామాలలో మినీ గోకులాల ఏర్పాటుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పశువైద్యాధికారిణి డా.అన్నపూర్ణ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ రెండు పశువులు గల మిని గోకులం ఏర్పాటుకు రైతు వాటా క్రిందరూ.11,500/- చెల్లించాల్సి ఉందని, 4 పశువులు మినీ గోకులం ఏర్పాటుకు రైతు వాటా రూ.18,500/-, 6 పశువులు మినీ గోకులం ఏర్పాటుకు రైతు వాటా రూ.23,000/- చెల్లించాల్సి ఉందని ఆమె తెలిపారు. అలాగే దీనికి ఆధార్ కార్డ్, ఉపాధి హామీ జాబ్ కార్డు, స్థలం హక్కు పత్రం, బ్యాంక్ పాస్‌బుక్ వివరాలు అవసరమవుతాయని, పథకానికి సంబంధించిన అర్హతలు, సమాచారం కోసం పశువైద్యశాల, రైతు సేవా కేంద్రాలలో సంప్రదించాలని పశువైద్యాధికారిణి డా.అన్నపూర్ణ నాయుడు పేర్కొన్నారు.